కార్యం చేయగలరు. విశేషంగా ఈ రెండు విషయాలు చూసారు. అజ్ఞానీ పిల్లలు భారత దేశంలోనే సీటు ఇవ్వటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. రాత్రి పగలు కలలో కూడా సీటే కనిపిస్తుంది. మరియు బ్రాహ్మణ పిల్లలు సెట్ అవ్వటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. విదేశంలో తామే తయారుచేసుకున్న వినాశకారి శక్తితో రక్షించుకునే సాధనం వెతకటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఎక్కువ మంది జీవితం, జీవితంగా కాదు ప్రశ్నార్థంగా తయారయ్యింది. అజ్ఞానీలు రక్షణలో నిమగ్నం అయ్యి ఉన్నారు మరియు జ్ఞానీ ఆత్మలు ప్రత్యక్షత జెండా ఎగర వేయటంలో నిమగ్నం అయ్యి ఉన్నారు. ఇది విశ్వం యొక్క పరిస్థితి. ఇప్పుడు అలజడుల నుండి రక్షించుకోండి. రకరకాల అలజడుల్లో భ్రమించే ఆత్మలకు శాంతి యొక్క గమ్యం చూపించాలి.

సదా సంపన్న స్థితి యొక్క సీటుపై సెట్ అయ్యేవారికి, స్వ మరియు విశ్వం యొక్క విఘ్నవినాశకులకు, బీజరూపీ బాబా యొక్క సంబంధం ద్వారా ప్రతి శ్రేష్ఠ సంకల్పరూపీ బీజాన్ని ఫలీభూతం చేసుకుని ప్రత్యక్షఫలం తినేవారికి, సదా సంతుష్టంగా ఉండే సంతుష్టమణి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సర్వశక్తివంతుని, శిక్షకుని యొక్క శ్రేష్ఠ శిక్షణధారి అవ్వండి ..... 3-12-84

అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-

ఈరోజు సర్వశక్తివాన్ బాబా తన యొక్క నలువైపుల ఉన్న శక్తిసేనను చూస్తున్నారు. ఎవరెవరు సదా సర్వశక్తుల యొక్క శస్త్రధారి, మహావీర్, విజయీ విశేషాత్మలు అని. ఎవరెవరు సదా కాదు కానీ సమయానికి సమయం అనుసరించి శస్త్రధారి అవుతున్నారు అని. ఎవరెవరు సమయానికి శస్త్రధారి అయ్యే ప్రయత్నం చేస్తున్నారు? అందువల్లనే అప్పుడప్పుడు యుద్ధం చేస్తున్నారు. అప్పుడప్పుడు ఓడిపోతున్నారు. అప్పుడప్పుడు ఓటమి, అప్పుడప్పుడు యుద్ధం, ఈ చక్రంలో నడుస్తున్నారు. ఈవిధంగా మూడురకాల సేన యొక్క అధికారి పిల్లలను చూసారు. కానీ విజయీ శ్రేష్టాత్మలు సదా మొదటి నుండే ఎవరెడీగా ఉంటారు. సమయప్రకారం శాస్త్రధారి అవ్వటంలో సమయం శిక్షకునిగా అవుతుంది. సమయరూపీ శిక్షకుని ఆధారంగా నడిచేవారు, సర్వశక్తివాన్ శిక్షకుని యొక్క శిక్షణనుండి ఎవరెడీ అవ్వని కారణంగా అప్పుడప్పుడు సమయానికి మోసపోతున్నారు. మోసపోవటం ద్వారా స్మృతి యొక్క తెలివిలోకి వస్తారు. అందువలన సర్వశక్తివాన్ శిక్షకుని యొక్క శ్రేష్ఠ శిక్షణధారి అవ్వండి. సమయరూపీ శిక్షకుని శిక్షణధారిగా కాదు.

కొంతమంది పిల్లలు బాబాతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు లేక పరస్పరం కూడా ఆత్మిక సంభాషణ చేసుకుంటున్నారు. సాధారణ రూపంతో ఇది మాట్లాడుతున్నారు. సమయం వచ్చినప్పుడు అన్నీ మంచిగా అయిపోతాయి. సమయానికి చూపిస్తాము లేక సమయానికి చేస్తాము అని. కానీ విశ్వపరివర్తక పిల్లలకు సంపన్న శ్రేష్ఠ సమయం యొక్క ఆహ్వానం చేసే కార్యం లభించింది. మీరు స్వర్ణిమ ఉదయం తీసుకురావటానికి నిమిత్తం అయ్యారు. మీరు సమయరూపీ రచనకి మాస్టర్ రచయిత. సమయం అంటే యుగపరివర్తకులు. డబల్ కాలంపైన విజయీలు. ఒక కాలం అంటే


Created by Universal Document Converter

సమయం. రెండవ కాలం అంటే మృత్యువుకి వశీభూతం కారు. అమరభవ యొక్క వరదానీ స్వరూపులు. అందువలన సమయం ప్రకారం చేసేవారు కాదు. కానీ బాబా ఆజ్ఞ ప్రకారం నడిచేవారు. సమయం అజ్ఞానీ ఆత్మలకు శిక్షకునిగా అవుతుంది. మనకి శిక్షకుడు సమర్థుడైన బాబా. ఏదైనా సమయానికి ముందే తయారవుతుంది. ఆ సమయంలో కాదు. మీరు ఎవరెడీ సర్వశస్త్రశక్తిధారి సేన. కనుక సర్వశక్తుల యొక్క శస్త్రాలు ధారణచేసానా అని పరిశీలించుకోండి. ఏ శక్తి అయినా అంటే ఒక శస్త్రం యొక్క లోపం ఉన్నా మాయ ఆ బలహీనత విధి ద్వారానే యుద్ధం చేస్తుంది. అందువలన దీనిలో సోమరిగా ఉండకూడదు మరియు అన్ని విషయాలు మంచిగా ఉన్నాయి. కొద్దిగా బలహీనంగా ఉన్నా కానీ ఆ ఒక బలహీనత మాయ యొక్క యుద్ధానికి మార్గంగా అవుతుంది. ఎలా అయితే బాబా "ఎక్కడయితే బాబా స్మృతి ఉంటుందో అక్కడ నేను తోడు ఉంటాను" అని ప్రతిజ్ఞ చేస్తున్నారో అలాగే 'ఎక్కడ బలహీనత ఉంటుందో అక్కడ వ్యాపించి ఉంటాను' అని మాయ ప్రతిజ్ఞ చేస్తుంది. అందువలన బలహీనత అంశమాత్రంగా కూడా మాయ యొక్క వంశాన్ని ఆహ్వానం చేస్తుంది. సర్వశక్తివాన్ పిల్లలు కనుక అన్నింటిలో సంపన్నం అవ్వాలి. బాబా పిల్లలకు ఏదైతే అధికారం ఇస్తున్నారో లేక శిక్షకుని రూపంలో ఈశ్వరీయ చదువు యొక్క ప్రాప్తి లేక డిగ్రీ ఇస్తున్నారో అది వర్ణనచేస్తున్నారా? సర్వగుణ సంపన్నం అంటున్నారా లేక సంపన్నం అంటున్నారా? సంపూర్ణ నిర్వికారులు, 16 కళా సంపన్నులు అంటున్నారు. 14 కళలు అనటం లేదు కదా! 100% సంపూర్ణ సుఖ, శాంతి వారసత్వం అంటున్నారు. కనుక అలాగే అవ్వాలా లేక ఒకటి సగం బలహీనత ఉన్నా పోతుంది అని భావిస్తున్నారా? కర్మల ఖాతా కూడా లోతైనది. బాబా అమాయకుడు కూడా కానీ కర్మలగతి యొక్క జ్ఞాత కూడా.

ఒకవేళ ఒక సగం బలహీనత ఉండిపోతే ప్రాప్తిలో కూడా సగం జన్మలు ఒక జన్మ వెనుక రావలసి ఉంటుంది. శ్రీకృష్ణునితో పాటూ విశ్వ మహారాజు మొదటి లక్ష్మీనారాయణుల యొక్క ఉన్నత కుటుంబంలోకి లేక సమీప సంబంధం లోకిరారు. ఎలా అయితే సంవత్సరం ఒకటి - ఒకటితో ప్రారంభమవుతుందో, అలా క్రొత్త సంబంధం, క్రొత్త ప్రకృతి, నెంబర్ వన్ క్రొత్త ఆత్మలు. క్రొత్తది అంటే పై నుండి దిగిన క్రొత్తాత్మలు. క్రొత్త రాజ్యం, క్రొత్తదనం యొక్క సమయం యొక్క సుఖం, సత్వప్రధాన మొదటి నెంబర్ యొక్క ప్రకృతి యొక్క సుఖం, మొదటి నెంబర్ ఆత్మలే పొందుతారు. మొదటి నెంబర్ అంటే సమయానికి విజయం పొందేవారు. కనుక ఖాతా పూర్తి అయిపోతుంది. బాబాతో వరదానం లేక వారసత్వం పొందటానికి ప్రతిజ్ఞ ఇదే చేసారు - వెంట ఉంటాను, వెంట వెళ్తాను, మరియు మరలా తిరిగి బ్రహ్మాబాబా వెనుక రాజ్యంలోకి వస్తాను. వెనుక వస్తాం అని ప్రతిజ్ఞ చేయలేదు. సమానంగా అవ్వాలి. వెంట ఉండాలి. సంపన్నత, సమానత సదా ఉంటే ప్రాప్తికి అధికారి అవుతారు. అందువలన సంపన్న మరియు సమానంగా అయ్యే సమయం సోమరితనంలో పోగొట్టుకుని అంతిమంలో తెలివిలోకి వస్తే ఏమి పొందుతారు? కనుక ఈ రోజు సర్వశక్తులను, శస్త్రాలను పరిశీలిస్తున్నాను. ఫలితం వినిపించాను. మూడు రకాల పిల్లలను చూసాను. మీరు ఆలోచిస్తారు. ముందు ముందు సోమరితనం యొక్క నడవడిక కొద్దిగా ఉంటే ఫరవాలేదు, బాబా సహాయం చేస్తారు అని. కానీ అది సమయానికి మోసం చేయకూడదు. మరియు నాజూకుగా ఇలా ఆలోచించలేదు అని నిందించకండి. అందువలన నాజూకు సమయం రావటానికి గుర్తులు ఇది తీవ్రతతో సంపన్నంగా అవటానికి గుర్తులు. అర్థమైందా? అన్నివైపుల


Created by Universal Document Converter

నుండి వచ్చిన శక్తిశాలి పిల్లలకు, సదా అలర్ట్‌గా ఉండే వారికి, సదా సర్వశక్తుల యొక్క శస్త్రధారులకు, సర్వాత్మలను సంపూర్ణ సంపన్నం చేసి శక్తుల సహయోగం ఇచ్చేవారికి, శ్రేష్ట కాలం, శ్రేష్టయుగం తీసుకువచ్చేవారికి, యుగపరివర్తక మొదటి నెంబర్, మొదటి సంపన్న రాజ్య భాగ్యాధికారులకు, ఈ విధమైన సర్వశ్రేష్ఠ పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## సంపూర్ణకామజీత్ అంటే హద్దు యొక్క కామనలకు తీతం.....5-12-84

సర్వుల యొక్క మనోకామనలను పూర్తి చేసే శివబాబా మాట్లాడుతున్నారు :-

ఈరోజు బాప్‌దాదా తన యొక్క సర్వశ్రేష్ఠ భుజాలనుచూస్తున్నారు. భుజాలందరు స్నేహము మరియు శక్తి ద్వారా విశ్వపరివర్తనా కార్యంలో నిమగ్నమై ఉన్నారు. అందరు ఒకనికే భుజాలు. అందువలనే అందరిలో ఒకే సంలగ్నత ఉంది -తమ ఈశ్వరీయ పరివారం యొక్క తమ సోదరి, సోదరులు తమ తండ్రిని మరియు తమ యొక్క అసలైన పరివారాన్ని తెలుసుకోని కారణంగా, పిల్లలుగా ఉన్నప్పటికీ బాబా నుండి భాగ్యం పొదడం నుండి వంచితంగా ఉన్నారు - ఇలా భాగ్యం నుండి వంచితం అయిన ఆత్మలను బ్రతికించాలి అని. ఏదోక అధికారం యొక్క బిందువు ద్వారా వారిని కూడా బాబా యొక్క పరిచయంతో పరిచయం చేయాలి. ఎందుకంటే మీరందరు మొత్తం వంశావళికి పెద్దవారు. పెద్ద పిల్లలు తండ్రి సమానంగా మహిమ చేయబడతారు. అందువలనే పెద్దవారికి చిన్న అజ్ఞాని సోదరి, సోదరులపైదయ మరియు ప్రేమ స్వతహాగానే వస్తుంది. ఎలా అయితే హద్దు పరివారంలో పెద్దవారికి పరావారం పట్ల సదా ధ్యాస ఉంటుందో అలాగే మీరు బేహద్ పరివారం యొక్క పెద్దవారు కనుక ధ్యాస ఉంటుంది కదా! ఎంత పెద్ద పరివారం! మొత్తం బేహద్‌పరివారం ఎదురుగా ఉంటుందా? అందరి పట్ల దయాకిరణాలు, ఆత్మిక ఆశీర్వాదం యొక్క కిరణాలు, వరదానం యొక్క కిరణాలు వ్యాపింపచేసే మాస్టర్ సూర్యులు కదా! ఎలా అయితే సూర్యుడు స్వయం ఎంతో ఉన్నతంగా ఉండి నలువైపుల కిరణాలను వ్యాపింపచేస్తాడు. క్రింద ఉండటం ద్వారా నలువైపుల కిరణాలను వ్యాపింపచేయలేడు. అలాగే మీరు కూడా ఉన్నతోన్నతమైన బాబా సమానంగా ఉన్నత స్థితిలోస్థితులైనప్పుడే బేహద్ కిరణాలు వ్యాపింప చేయగలరు అంటే బేహద్‌సేవాధారిగా అవ్వగలరు. అందరు ఈవిధమైన బేహద్ సేవాధారులు కదా! సర్వాత్మల మనోకామనలను పూర్తి చేసే కామధేనువులు కదా!సర్వుల మనోకామనలు పూర్తి చేసేవారు స్వయం మనస్సు యొక్క కామనలను పూర్తి చేసుకోవటంలో బిజీగా లేరు కదా? మీ మనస్సు యొక్క కామనలే పూర్తి కాకపోతే ఇతరుల మనస్సుయొక్క కామనలను ఎలా పూర్తి చేయగలరు? అన్నింటికంటే ఉన్నతోన్నతమైన మనోకామన బాబాని పొందాలి అని ఉండేది. ఎప్పుడైతే ఆ శ్రేష్టకామన పూర్తి అయిపోయిందోఆశ్రేష్ఠ కామనలోఅన్ని చిన్న,చిన్నహద్దు యొక్క కోరికలు ఇమిడి ఉన్నాయి. శ్రేష్ఠ బేహద్ కామనల ముందు ఏ హద్దు యొక్క కామనలైనా ఉండిపోతాయా ఏమిటి? ఈ హద్దు యొక్క కామనలు కూడా మాయతో ఎదుర్కోనివ్వవు. ఈ హద్దు యొక్క కోరిక బేహద్ స్థితి ద్వారా బేహద్‌సేవ చేయనివ్వదు. హద్దు యొక్క కోరికలనుకూడాసూక్ష్మరూపంలో పరిశీలన చేసుకోండి - ముఖ్యంగా కామ వికారంయొక్క అంశం లేదా వంశం. అందువలనే కామనకు


Created by Universal Document Converter